విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 2, మార్చి 2025

వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని చంద్రబాబు నగర్ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్‌ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. గతంలో కాలనీవాసులు తమకు వాటర్ ప్లాంట్ కావాలని విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే స్పందించి సొంత నిధులతో కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శనివారం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాషా కు అప్పచెప్పారు. నియోజకవర్గ పరిధిలో తాగునీటికి ఎలాంటి సమస్య రానివ్వమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేసిన దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీటిని వృథా చేయొద్దన్నారు.

పింఛన్ల పంపిణీ తనిఖీ చేసిన ఆర్డీఓ

విశాలాంధ్ర-నార్పల :- మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించేందుకు ఆర్డీవో కేశవ నాయుడు తనిఖీ చేశారు. మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీవో గంగావతి, తాసిల్దార్ అరుణ కుమారి, వెలుగు ఏపీఎం తిప్పమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందరికీ పింఛన్లు సకాలంలో అందించాలని అధికారులకు సూచించారు.

విష జ్వరాలపై జాగ్రత్తగా ఉండండి

విశాలాంధ్ర, యాడికి : మండలంలోని కోన ఉప్పల పాడు ఓబులాపురం గ్రామాలలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు శనివారం ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలకు డెంగీ, మలేరియా టైఫాయిడ్ జ్వరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నీటి తొట్లను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. అనంతరం ఏఎన్ఎం చేయుచున్న ఎన్ ఎన్‌సిడి సర్వేని తనిఖీ చేశారు. యూనివర్సల్ ఇనైజేషన్ వర్క్‌ను పరిశీలించారు. తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఏఎన్ఎం రాజామణి ఆశా కార్యకర్త సుజాత గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఘనంగా అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు

విశాలాంధ్ర, ఉరవకొండ : స్థానిక సెంట్రల్ హైస్కూల్లో మహిళ వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ మండల్ స్పెషల్ ఆఫీసర్ కుష్బూ కొఠారి, సిడిపిఓ శ్రీదేవి హాజరయ్యారు. మొదటి రోజు బేటి బచావో బేటి పడావో నినాదంతో సైకిల్ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. చదువు ఒక ఉద్యోగం కోసమే కాదని కుటుంబాన్ని తీర్చిదిద్దుకొనుటకు ఉపయోగపడుతుందని తెలిపారు తల్లిదండ్రులు మొక్కలను పెంచి మొక్క ఎలా పెరుగునో మీ పాప అలాగే పెరగాలని కోరారు. పుస్తకాలు మోసే వయసులో పుస్తెలు మోయడం సరికాదు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ ఎల్లమ్మ, సూపర్వైజర్లు రాజమ్మ, రబియా, తిరుపాల్ బాయి, స్థానిక అంగన్వాడీ సిబ్బంది సెంట్రల్ హై స్కూల్ విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

భర్త మరణించిన నెలకే భార్యకు పెన్షన్ ..

విశాలాంధ్ర, గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో శనివారం ఉదయం 7 గంటలకు శనివారం సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సి పాలిటీ పరిధిలోని 22వ వార్డులో నివాసి దస్తగిరి నెల కిందట మరణించగా నెలకే ఆయన భార్య గౌసియా కి శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, యువనాయకుడు ఈశ్వర్, ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ ఆదేశాల మేరకు గుత్తి పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఎంకే చౌదరి, చికెన్ శీన, సుంకన్న టీడీపీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. భర్త చనిపోయిన నెలకే పెన్షన్ రావడంతో ఆయన భార్య గౌసియా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, యువ నాయకుడు ఈశ్వర్, ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, పట్టణ అధ్యక్షుడు ఏం కే చౌదరి, చికెన్ శీన, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత పరీక్ష కిట్లు పంపిణీ

విశాలాంధ్ర, గుత్తి : మండల పరిధిలోని బేతపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి పట్టణానికి చెందిన పంచాయతీరాజ్ ఉద్యోగి టి.ఓబులేసు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన ఎగ్జామినేషన్ కిట్లు ఉచితంగా పంపిణీ చేశారు. పరీక్షలో మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయుల సులోచన, శివ ప్రసాద్, సుజాత, నిరుపమ, రామకృష్ణయ్య రత్న కుమారి, మాదన్న, శ్రీదేవి పాల్గొన్నారు.

విశ్వశాంతి కోసం పాదయాత్ర

విశాలాంధ్ర, గుత్తి : రాబోయే తెలుగు శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడి పుష్కలంగా పంటలు పండాలని.. రైతులు సుఖసంతోసాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ బసినేపల్లి గ్రామస్తులు శనివారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వశాంతి కోసం ప్రజలకు నిరంతరం అన్నం పెడుతున్న అన్నదాత కోసం అనంతపురం జిల్లా గుత్తి మండలం బసినేపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన మహాలక్ష్మీ సమేత గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి ఆలయం నుండి గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం వరకు ఆలయ అర్చకులు సుధీంద్రనాథ్ ఆధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరారు. 35 కిలోమీటర్లు పాదయాత్ర ఉంటుందని తెలిపారు.

పోలీస్ కమాండ్ కంట్రోల్ భవన నిర్మాణానికి హోంమంత్రి భూమి పూజ

హాజరైన డీజీపీలు

విశాలాంధ్ర, అనంతపురం క్రైం: అనంతపురం జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన పోలీస్ కమాండ్ కంట్రోల్ నూతన భవన సముదాయ నిర్మాణానికి భూమి కార్యక్రమం జరిగింది. శనివారం రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా భూమి పూజ చేశారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ పి.జగదీష్ పర్యవేక్షణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను వారు పరిశీలించారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత , రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా సందర్భంగా ఎస్పీని అభినందించారు. ప్రీ ప్రైమరీ పోలీస్ రక్షక్ స్కూలును సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. చదువు ఏమేరకు కొనసాగుతోందో అడిగి తెలుసుకున్నారు. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం సి.పి.సి క్యాంటీన్‌ను సందర్శించి సబ్సిడీ ధరలతో ఏపి సరుకులు అందుబాటులో ఆయన సమాచారాన్ని అక్కడ పనిఇస్తున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్సిడీ ధరల ద్వారా పోలీసు కుటుంబాలకు ఎంత లబ్ధి చేకూరుతుందో ప్రత్యక్షంగా ఓ వినియోగదారుణ్ణి మాట్లాడారు. అనంతపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల హోంమంత్రి, డిజిపిలు సంతృప్తి వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో ఎస్పీ పి.జగదీష్, హిందూపురం ఎంపీ బికె పార్థసారథి, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్‌రెడ్డి, అదనపు ఎస్పీలు డివి రమణమూర్తి, ఇలియాస్ భాష, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐలు మధు, బాబు,జిల్లా పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారి రవి రాంనాయక్, సూపరింటెండెంట్లు గోపి, ప్రసాద్, సావిత్రమ్మ, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, సుధాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులునాయుడు, సూర్యకుమార్, తేజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన కలెక్టర్..

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ సక్రమంగా అందిస్తున్నారా అంటూ లబ్ధిదారులతో ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ కింద లబ్ధిదారురాలు వెంకట లక్ష్మమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు కలెక్టర్ భూమి పూజ చేశారు. త్వరగా ఇంకుడు గుంతను పూర్తి చేయాలని సూచించారు. తదనంతరం గ్రామంలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను తనిఖీ చేసి, వర్మీ కంపోస్ట్ తయారు, తదితర వివరాలను ఆరా తీశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రతి గ్రామంలో పనిచేసేలా చూడాలన్నారు. ఇక్కడ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్లాత్ మిత్రులకు జీతాలు ఇవ్వాలని, జాకెట్, గ్లౌజులు సరిపడా ఇచ్చారా లేదా అనేది నివేదిక అందించాలని డ్వామా పిడిని ఆదేశించారు. ఆ తర్వాత గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కంప - ఎన్విపై కింద గ్రామం వద్దనున్న అటవీ శాఖ నర్సరీని పరిశీలించారు. ఇక్కడ విత్తనాలు ఎలా తయారు చేస్తారు, ఏ రకమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కూలీలతో మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లా అని, నర్సరీలో ఎక్కువ మొక్కలు నాటాలని, బాగా పనిచేయాలని, కూలీ డబ్బులు సమయానికి అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ముఖ్యమైన ఎన్ హెచ్ 544డి ప్రాజెక్టు వస్తోందన్నారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు స్వయంగా తాను చూసి జాయింట్ కలెక్టర్ ని క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని చెప్పానని, అనంతపురం నుండి కడప సరిహద్దు వరకు ఆరు మండలాల్లో ఈ రహదారి వస్తోందని, ఆయా మండల తహసిల్దారులు ప్రతి రెవెన్యూ గ్రామంలో త్వరగా పనులు చేయాలన్నారు.

ఏపీ బడ్జెట్లో గుంతకల్ నియోజకవర్గానికి గుండు సున్నా..

విశాలాంధ్ర, గుత్తి : ఏపీ బడ్జెట్లో గుంతకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి పేర్కొన్నారు. శనివారం సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి రాందాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వీరభద్ర స్వామి మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుంతకల్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా నా పుట్టినరోజు సందర్భంగా రాగులుపాడు వద్ద హంద్రీనీవా తూమును ఏర్పాటు చేసి గుంతకల్లు, పామిడి మండలాలలోని గ్రామాలకు సాగునీరు తాగునీరు అందించడానికి 42 రూ.కోట్లను నిధులు విడుదల చేస్తున్నానని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు అనంతరం వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాగులుపాడు తూర్పు 43 రూ. కోట్లు విడుదల చేస్తున్నానని ఆనాటి నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పత్రికా సమావేశంలో జీవోను జీవో పత్రంలో పేర్కొన్నారు.నేటికీ ఆ పనులు నోచుకోలే దన్నారు. తిరిగి తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది కాబట్టి ఈ బడ్జెట్లో నిధులు విడుదల చేసి పనులు ప్రారంభిస్తారని రైతులు ఆశించినా నిరాశే ఎదురైందన్నారు. గుంటకల్ పరిశ్రమ మూతపడిన సందర్భాల్లో అనేకమంది ఎమ్మెల్యేల అభ్యర్థులను మేము గెలిస్తే ఏ సి ఎస్ మిల్లులో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినా నేటి బడ్జెట్లో దానికి స్థానం దొరక లేదన్నారు. గుత్తి ప్రజలకు 40 ఏళ్లుగా తాగునీటి సమస్యను పరిష్కరించలేకపోతున్నారని, గత కాంగ్రెస్ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 170 కోట్ల కేటాయించి పెనగచెర్ల డ్యామ్ నుండి గుత్తి అనంతపురం రోడ్డు ప్రక్కన ఉన్న బైపాస్ వద్ద టిడిపి ప్రభుత్వంలో వాటర్ స్టోరేజ్ ట్యాంకును ఐదు శాతం పూర్తి చేసి అలాగే మిగిలిపోయింది 170 కోట్లు ఖర్చు కాకుండా తక్కువ డబ్బుతో గుత్తి పట్టణ ప్రజలుకు తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చని సిపిఐ పలుమార్లు ప్రభుత్వాలకి విన్నవించిందన్నారు. కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శి మధు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరాముడు, మహిళా సమాఖ్య నాయకురాలు మాబీ, సిపిఐ నాయకులు డేనియల్ పొన్నూరప్ప, నూర్జహాన్ పాల్గొన్నారు.

అప్పు రద్దు పత్రాలను రైతులకిచ్చిన ఎస్సీ కార్పొరేషన్ అధికారులు

విశాలాంధ్ర, శింగనమల : పుట్లూరు మండలం అరగకట వేముల గ్రామంలో 1990లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి భూమిలేని దాదాపు 69 మంది అర్హులైన నిరుపేద దళిత రైతులకు 2 ఎకరాల పైచిలుకు చొప్పున సాగు భూములు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పంచారు. గతంలో కాంగ్రెస్ హయాంలో అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో దళితుల భూములపై ఉన్న అప్పులు రద్దు చేయడంతో ఆ భూముల పత్రాలు ఎస్సీ కార్పొరేషన్‌లోనే ఉండిపోయాయి. సిపిఐ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ దగ్గర ఉద్యమాలు చేపట్టి దళిత రైతుల భూ హక్కు పత్రాలు దళితులకు ఇవ్వాలని కోరగా 69 మంది దళిత రైతులకు గాను 55 మందికి రైతులకు 2022లో భూ రికార్డులు ఇచ్చారు. మిగతా 14 మందికి సంబంధించిన భూ రికార్డ్‌లు ఇయ్యకపోవ డంతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అర్జీ రూపంలో 14 మంది రైతులకు భూ రికార్డులు ఎస్సీ కార్పొరేషన్ నుంచి రైతులకు ఇప్పించాలని కోరగా ఎస్సీ కార్పొరేషన్ వారు అరకట వేములకు సీనియర్ అసిస్టెంట్ రుతమ్మ వచ్చి భూములు పరిశీలించారు. శనివారం ఎస్సీ కార్పొరేషన్, ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్, రాధిక రుతమ్మలు సిపిఐజిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి సమక్షంలో అప్పురద్దు కాపీని 14 మంది దళిత రైతులకు అందించారు. ఈ.వెంకటనారాయణ, పెద్ద కొండయ్య, చిన్న కొండయ్య, మహిళా రైతులు పాల్గొన్నారు.

కూటమి బడ్జెట్ మోసపూరితం

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసపూరితంగా ఉందని రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నిజస్వరూపము అర్థమైందని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ సహా 143 హామీలను గాలికి వదిలేశారని చంద్రబాబు బడ్జెట్ లో బాబు ష్యూరిటీ... మోసం గ్యారంటీని ప్రజలకు అర్థమైందన్నారు. కూటమి ప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం అని స్పష్టమైందని అనంత తెలిపారు. అదేవిధంగా వృద్ధాప్య పింఛన్లు, తల్లికి వందనం పథకాల్లో భారీ కోత విధించారు. మహిళలకు నెలకు 1500లు, అన్నదాత సుఖీభవ కింద 20 వేలు ఇస్తామన్నారు... నిధులు ఎందుకు కేటాయించలేని మహిళలకు ఉచిత బస్సు పథకం ఎక్కడని ప్రశ్నించారు. చంద్రబాబు బడ్జెట్ లో మోసం తప్పా... అభివృద్ధి, సంక్షేమం లేదుని తీవ్ర విమర్శ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐఆర్, డిఏ, పెండింగు బకాయిలు ఊసేలేదన్నారు.

పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ హ్యూమన్ వైద్య విద్యార్థులతో సమానంగా ఇవ్వాలి

ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్పయాదవ్

విశాలాంధ్ర, శింగనమల : వైద్య విద్యార్థుల సమస్యలపై శింగనమల పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభంకు ఏపీరైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, గుంటూరు శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయ విద్యార్థులు ఈనెల 3వ తేదీ నుండి క్లాసులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నారని, ఆ విద్యార్థులకు ఏపీ రైతు సంఘం మద్దతు తెలుపుతోందన్నారు. తిరుపతి, ప్రొద్దుటూరు, గరివిడి, గన్నవరంతోపాటు తదితర కళాశాలలలో తరగతులు బహిష్కరించి రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని, 2013 నుండి 7000 రూపాయల స్టైఫండ్‌తో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం విద్యార్థుల స్టైఫండ్‌ను పెంచకపోవడం దురదృష్టకరమన్నారు. 2022 లో 42 రోజులపాటు విద్యార్థులు స్టైఫండ్ పెంచాలని, కళాశా లలలో ఫ్యాకల్టీ ప్రొఫెసర్స్ ఖాళీలను భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1500 పైగా పశు వైద్య డాక్టర్ల ఖాళీలను భర్తీ చేయాలని,ఆందోళన నిర్వహించారు. ఆనాటి ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు గన్నవరం కాలేజీ వద్దకు వచ్చి విద్యార్థుల ఆందోళన విరమించాలని, వారి డిమాండ్స్‌ను సంపూర్ణంగా అంగీకరిస్తున్నట్లు ప్రకటించినా ఏ ఒక్కదాన్ని అమలు చేయలేదన్నారు. వారికి ఇచ్చే నామ మాత్రపు స్టైఫండ్ కొన్ని నెలలుగా బకాయిలు పద్దాయని, తిరుపతి విద్యార్థులకు డిసెంబర్ నుండి, ప్రొద్దుటూరు, గన్నవరం, ప్రొద్దుటూరు, విద్యార్థులకు నవంబర్ నుండి స్టైఫండ్ చెల్లించాలన్నారు. జిల్లావ్యాప్తంగా 260 మంది గోపాల మిత్ర సిబ్బంది నెలకు రూ.6 వేల జీతంతో నెట్టుకొస్తున్నారని, వారిని పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, వెంకట్రాముడు, ఆదినారాయణ పాల్గొన్నారు.

నీటి బొట్టును ఒడిసిపట్టి.. సస్యశ్యామలం చేద్దాం..

ఏపీ వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ అడ్వైజర్ కన్నయ్య నాయుడు



విశాలాంధ్ర-జేఎన్టీయూఏ : నీటిబొట్టున ఒడిసి పట్టి రాయలసీమలను సస్యశ్యామలం చేసేందుకు ప్రతి రైతు నడుం బిగించాలని ఏపీ వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ అడ్వైజర్ ఎస్.కన్నయ్య నాయుడు పేర్కొన్నారు. 17వ అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ దినోత్సవాన్ని, అనంత రాముడు జన్మదినోత్సవాన్ని కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏపి స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఫౌండేషన్ డైరెక్టర్ కె లక్ష్మీనారాయణ, వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య, ఎస్కేయూ రెక్టర్ వెంకట్ నాయుడు పాల్గొన్నారు. అనంతరం ఎస్.కన్నయ్య నాయుడు మాట్లాడుతూ.. రాయలసీమలో జీవనది లేకపోయినా.. తుంగభద్ర కెనాల్‌తో పంటలు పండించుకున్న మహిళా రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ.. వచ్చినందుకు ఆనందం జీవితంలో ఎన్నటికీ మరువలేనిది అన్నారు. నీటి కాలువలను ప్రతి రైతు సంరక్షించుకుని.. ప్రభుత్వాలకు దిక్సూచిగా నిలవాలి అన్నారు. కాలువలకు చిన్న రంధ్రాలను సమైక్యంగా రైతులే సమస్యను పరిష్కరించుకోవాలని ప్రభుత్వ అధికారుల కోసం వేచి ఉండకూడదన్నారు. ఎన్టీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ స్థాయికి ఎదిగిన అన్నారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక పోటీతత్వానికి సాదరంగా ఆహ్వానిస్తూ.. విజయ శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య మాట్లాడుతూ.. కర్షకుడిగా, విద్యావేత్తగా విజయ శిఖరాలను అనంతరాముడు అధిరోహించారు అన్నారు. కళాశాల చైర్మన్ ఏం.అనంత రాముడు మాట్లాడుతూ.. కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి ఆశయం నెరవేరి.. తల్లిదండ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచేందుకు ఎంతటి కష్టమైనా ఎదుర్కొనే ధైర్యం భగవంతుడు ఇచ్చాడన్నారు. వైస్ చైర్మన్ రమేష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని సమాజానికి ఉపయోగపడేలా అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి డైరెక్టర్ ఎం సురేందర్ నాయుడు, ప్రిన్సిపల్ ఎం రామ్మూర్తి , అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హోంమంత్రి అనితతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. ఎస్ఐల పాసింగ్ అవుట్ పేరేడ్ సందర్భంగా అనంతపురం వచ్చిన హోం మంత్రిని హోటల్ అలెగ్జాండర్ లో కలిశారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ లతో కలిసి మంత్రిని కలిశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. నగరంలోని నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సిబ్బంది, ఇతర అవసరాల గురించి చర్చించారు. నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని దగ్గుపాటి చెప్పారు. ఇందుకోసం మీ సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. నగరంలో పోలీస్ సిబ్బంది సంఖ్యను పెంచడంతోపాటు వారికి అవసరమైన సౌకర్యాలు కూడా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం పోలీస్ వ్యవస్థ పని చేయదన్నారు. ఇందులో రాజకీయ జోక్యం ఎక్కడ ఉండదని స్పష్టం చేశారు.

యువకుడు మృతిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -రాయదుర్గం: రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా వచ్చిరాని వైద్యంతో కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్ల నుండి విద్యార్థులు మహిళలు ప్రజల ప్రాణాలు పోతున్న వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కొట్రెష్ డిమాండ్ చేశారు. పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాయదుర్గం తాలూకా వ్యాప్తంగా కొంతమంది ఆర్ఎంపీ డాక్టర్లు చిన్నపిల్లలనుండి మొదలుకొని వృద్ధుల వరకు అనేక వైద్యంలో ఉన్న రకాలను ప్రయోగిస్తూ మరణాలకు కారణమవుతున్నారు కణేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో ఓ విద్యార్థిని గతంలో మృతి గుమ్మగట్ట మండలం భూపా సముద్రంలో ఓ మహిళ మృతి ఓ వృద్ధుడు మృతి ఇవి మరవకముందే రాయదుర్గం పట్టణంలో ఓ యువకుడు మృతి అని ఆవేదన వ్యక్తం చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో పుట్టగొడుగుల్ల పుట్టకొస్తున్న ఆర్ఎంపీ వైద్యులు వైద్యం పేరుతో నిత్యం నిలువు దోపిడీలకు పాల్పడుతూ తెలిసీ తెలియని వైద్యంతో కడుపునొప్పి అని వెళ్తే నిద్రమాత్రలతో కలిపి 15 రకాల మాత్రలు ఇచ్చి ఉదయాన్నే వాడినవి సాయంత్రం వాడకుండా సాయంత్రం వాడినవి మరుసటి రోజు వాడకుండా వచ్చిన ప్రతిరోజు కొత్త మాత్రలు వ్రాయడం. హైడ్రోస్ యాంటిబయాటిక్ సిలైన్లు ఎక్కించి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారని మండిపడ్డారు. రాయదుర్గం గ్యాస్ గోడౌన్ ఏరియాలో కాపురముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మీదేవి గుండెపోటుతో భర్తను పోగొట్టుకొని ఐదు రోజులు గడవక ముందే వచ్చిరాని వైద్యం పేరుతో ఆర్.ఎం.పి వైద్యుడు యువకుడి ప్రాణన్ని తీసేశారు. వచ్చిరాని వైద్యంతో అమాయక ప్రజల ప్రాణాలు మింగేస్తున్నారు. వైద్య అధికారులు నిమ్మకునీరెత్తే విధంగా వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి సరైన న్యాయం చేసి ఇలాంటి వచ్చీరాని వైద్యం చేస్తున్నటువంటి ఆర్.ఎం.పి డాక్టర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తాలుకా కోశాధికారి నవీన్ నాయకులు యోగేంద్ర తరుణ్ మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని జేసీయన్ఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రకాశం హైస్కూల్, జెహెచ్ఆర్ఎం బాలికల ఉన్నత పాఠశాలలలో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 186 మంది పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రకాశం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బీ. నటరాజు, ఈ.సుధాకర్, జెసి. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసులు, పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివించాలి.. రక్షించాలి

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని తిక్కస్వామి కాలనీలోని అంగన్వాడీ కేంద్రాల్లో వారం రోజులపాటు జరిగే మహిళా దినోత్సవం సందర్భంగా మొదటి రోజు బేటీ బచావో బేటి పడావో అన్న నినాదంతో సిడిపిఓ భారతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిడిపిఓ భారతి మాట్లాడుతూ సంపూర్ణ మహిళ సాధికారిత సాధన కోసం సమాజంలో చాలా మార్పులు రావాల్సి ఉందన్నారు. ఆత్మస్థైర్యంతో బాలికలు ముందడుగు వేసేలా ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలన్నారు.ఒక ఆడపిల్ల ను చదివించడమే కాకుండా రక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత ఇది కేవలం తల్లితండ్రులకే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కేంద్రం ఆవరణలో చెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునాలిని ప్రాజెక్టు కోఆర్డినేటర్ లావణ్య, అంగన్వాడీ కార్యకర్త స్వర్ణలత, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి అభినందనలు

విశాలాంధ్ర, డీ.హిరేహాల్ : అర్య వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్‌కు రూ.515 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రికి ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి పవిత్ర రంజాన్ దీక్షలు

విశాలాంధ్ర - నార్పల : ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్ష (రోజా)ల పవిత్ర రంజాన్ మాసం ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. ముస్లింలు ఉదయం నుంచి ఉపవాసాలు ఉంటారు. మజీదుల్లో మతపెద్దలు సైరన్‌లు మోగించారు. నెలలో ముస్లింలు తెల్లవారు జామునుంచి సాయంత్రం వరకు కఠోర ఉపవాస దీక్షలను పాటిస్తారు.ఐదుసార్లు నమాజ్ చేసుకునేందుకు మండల కేంద్రంలోని ఆయా మసీదుల్లో ఏర్పాట్లు చేశారు సూర్యోదయానికి ముందు తీసుకొనే భోజన పానీయాల్ని సహర్ అంటారు. సూర్యాస్తమయం అయిన వెంటనే ఉపవాసం విరమించేందుకు తినడాన్ని ఇఫ్తార్ అంటారు. నెలవంక తిరిగి దర్శనమిచ్చేంతవరకూ ఉపవాసం ఉంటారు.

సైన్స్ లేని జీవితాన్ని ఊహించలేం..

విశాలాంధ్ర -రాయదుర్గం: స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రఘురామమూర్తి మాట్లాడుతూ. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సైన్సు లేని మానవ జీవితాన్ని ఊహించలేమని అన్నారు. రామన్ ఎఫెక్ట్ ద్వారా ప్రసిద్ధి చెందిన సర్ సివి రామన్ సేవలు గొప్పవన్నారు.

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర బొమ్మనహాళ్: సుదూర ప్రాంతాల నుంచి నడుచుకుంటూ విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఆర్డీటీ సంస్థ ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉరవకొండ ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో స్పెయిన్ దేశస్థుల చేతుల మీదుగా 64 మంది విద్యార్థులకు 64 సైకిళ్లను అందించారు. క్రిష్ణవేణి మాట్లాడుతూ పేదలకు ఆర్డీటీ సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని విద్యార్థులు డ్రాప్ అవుట్ కాకూడదనే ఉద్దేశ్యంతో మండల కేంద్రానికి వచ్చి విద్యను అభ్యసించే విద్యార్థులకు స్థానిక ప్రధానోపాధ్యాయుడు రాజుకుమార్ విన్నపం మేరకు హరేసముద్రం, ఉంతకల్లు విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లు అందించారని చెప్పారు. పేదలకు ఉచిత ఇళ్లను కట్టించడంతో పాటు వైద్యం కూడా అందిస్తుందని చెప్పారు. విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తే ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత చదువులు చెప్పిస్తామన్నారు. ఈ సైకిళ్ల పంపిణీ సందర్భంగా స్పెయిన్ దేశస్థులు 30 మందికిపైగా రావడంతో సందడి నెలకొంది. స్పెయిన్ దేశస్థులు విద్యార్థులతో సాంస్కృతిక డ్యాన్సులు చేస్తూ కలివిడిగా గడిపారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, ఆర్డీటీ ఏటీఎల్ వెంకటేశులు, ఎస్టీఎల్ కిష్టప్ప, సీఓ కృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని కలెక్టర్ టీఎస్ చేతన్ ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు తెలిపారు. కొత్తచెరువు మండలం అప్పులోల్లపల్లి నందు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. కొంతమందికి కలెక్టర్ ఎన్టీఆర్ భరోసా నగదు అందజేశారు. ప్రతి నెలా సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టరుకు లబ్ధిదారులు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఉదయం 7 గంటల నుంచి సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,63,232 మంది లబ్ధిదారులకు సుమారు రూ.114.28 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టారు. ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు,డప్పు కళాకారులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తోందన్నారు. వికలాంగులకు రూ.6 వేలు, డీఎంహెచ్ పెన్షన్లు రూ.10 వేలు, శాశ్వత వికలాంగులకు రూ.15 వేల పింఛన్ అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెలా 1 వ తేదీన సచివాలయ సిబ్బంది ప్రజల ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేస్తున్నారని అన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా రంగయ్య నాయక్, కమలాబాయ్, సుఖీబాయ్, భారతమ్మ, ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు, గ్రామ సచివాలయ అధికారిని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి: పుట్టపర్తి రూరల్ పరిధిలోని మంగళకర జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ కేంద్రంలో 484 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 459 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షల నిర్వహణపై అధికారులతో మాట్లాడారు. ఈరోజు ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన పరీక్షలో జనరల్ విద్యార్థులలో 11843 మందికి 11460 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులలో 1580 మంది విద్యార్థులకు గాను 1484 పంది విద్యార్థులు హాజరు అయ్యారు.96 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ రఘునాథరెడ్డి తెలియజేశారు. పరీక్షలను జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్ శ్రీ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీ సురేష్ బాబు పర్యవేక్షించారు.

రూ. 35 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు సహకారం

మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో రూ.35 కోట్ల రూపాయలతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో హ్యాండ్లూమ్ జెడి రాజారావు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్డిఓ మహేష్, ఎమ్మార్వో నటరాజ్,ఇతర అధికారులు కలిసి స్థల పరిశీలన చేసి ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని ప్రణాళికలను సమీక్షించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ధర్మవరానికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తానని హామీఇచ్చిన మంత్రి ప్రస్తుతం ఆ హామీ నెరవేర్చే విధంగా అడుగులు వేస్తున్నారు అని తెలిపారు. గత జులై నెలలో క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని కలసి ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం మెగా క్లస్టర్ ఏర్పాటుకు సహకారం అందించాలని కోరామన్నారు. ఇప్పుడు హ్యాండ్లూమ్ జేడీ స్థల పరిశీలనకు ధర్మవరంకు రావడంతో నేతన్నల కలలు త్వరలోనే సాకారం అవుతాయని చెప్పారు. స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నదని తెలిపారు.

నైతిక విలువలతో కూడిన విద్యను పొందాలి : మంత్రి సవిత

విశాలాంధ్ర పెనుకొండ : ప్రగతి గ్లోబల్ జెన్ సి బి ఎస్ ఇ పాఠశాల 38వ వార్షికోత్సవం వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప విద్యాధికారి పద్మప్రియ, ఎంఈఓ సుధాకర్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, షీల్డ్స్, సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుధాకర్ మాట్లాడుతూ చిన్ననాటి స్మృతులను గుర్తుకు చేసుకోవడం జరిగింది. పాఠశాలలో జరిగే ప్రార్థన, బ్యాండ్ సెట్, తదితర విషయాలను చక్కగా వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు తో ఉన్న అనుబంధాన్ని తెలిపారు. పెనుకొండలో ఇంత చక్కటి వాతావరణంలో సీబీఎస్ఈ పాఠశాల అందుబాటులో ఉండటం పెనుకొండ ప్రజల అదృష్టమని తెలియజేశారు. డిప్యూటీ డిఇఓ పద్మప్రియ మాట్లాడుతూ తన ప్రస్థానం మొదలైనది ఒక పాఠశాల ఉపాధ్యాయురాలుగా అని ఎంతో గర్వంగా పేర్కొన్నారు. 36 సంవత్సరాల ఉపాధ్యాయురాలిగా పనిచేసిన తన ప్రస్థానం మొదలైనది ఒక పాఠశాల నుండి అని తన అనుభవాన్ని చక్కగా వివరించారు.

ఘనంగా ప్రపంచ టైలర్స్ డే

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వాసవి క్లబ్ అధ్యక్షులు కాకుమాని వెంకటసాయి, కార్యదర్శి నాగేల్ల సనీత్ కుమార్, కోశాధికారి గుండా గణేష్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విలియం ఎలియాస్ పోవే జ్ఞాపకార్థం మట్టా నారాయణ ధర్మపత్ని మట్ట రాధా రాణిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యశాల మెడికల్ విభాగపు అధికారి కృష్ణం భాస్కరయ్య శెట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్లబ్బు ప్రతినిధులు మాట్లాడుతూ నేడు టెక్నాలజీగా కుట్టు మిషన్‌లో ఎన్నో మార్పులు వచ్చాయని, వందలాదిమందికి రాష్ట్రంలో జీవనోపాధి కలగడం జరుగుతోందని తెలిపారు. ఐక్యమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ గవర్నర్ పెనుజూరు కార్తీక్, జిల్లా పోస్టల్ ఏజెంట్స్ అసోసియేషన్ భీమిశెట్టి కృష్ణమూర్తి, ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం అధ్యక్షులు కలవల నాగతేజ, వాసవి నగర సంకీర్తన సంఘం అధ్యక్షుడు గోపా చంద్ర, డిజిటల్ ఫోటోగ్రాఫర్ పిన్ను మణికంఠ, తదితర వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

చదువుతో పాటు పోటీల్లో రాణించాలి

విశాలాంధ్ర-ధర్మవరం : చదువుతో పాటు వివిధ పోటీల్లో రాణించడం కూడా చదువులో ఒక భాగం అని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, కార్యదర్శి మంజునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేటలో గల మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో (ఎస్పీసీఎస్)"జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఆచరించదగ్గ విషయాలు"అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో వచ్చిన లిఖిత్ కుమార్, చరణ్ కుమార్, హర్షిత అను విద్యార్థులకు ఇంచార్జ్ హెడ్మాస్టర్ భాస్కర్ చేతుల మీదుగా మెమెంటోలు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్లు సేవా సంస్థకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దారెడ్డి, చంద్రశేఖర్, కోశాధికారి చంద్రశేఖర్, డైరెక్టర్లు మనోహర్ గుప్తా, గట్టు వెంకటేశులు, బి. రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయం పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ధర్మవరం: ఎక్సైజ్ ప్రభుత్వ విభాగానికి సంబంధించిన నవోదయ పోస్టర్లను ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో మహేష్‌తో పాటు పుట్టపర్తి ఎక్సైజ్ సూపర్డెంట్ గోవింద నాయక్, అనంతపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ మంగు శ్రీరామ్, ధర్మవరం ఎక్సైస్ సీఐ చంద్రమణి, ఎస్సై చాంద్ బాషా, సికేపల్లి ఎక్సైజ్ సీఐ ఫరూక్ అజాం విడుదల చేశారు. ఆర్డీవో మహేష్ పుట్టపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోవింద నాయక్ మాట్లాడుతూ నాటు సారా ఎందుకు ప్రమాదం? సారా వల్ల కలిగే ఆరోగ్యం, కుటుంబంపై ఆర్థిక దుష్ప్రభావాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడ కూడా సారా తయారు కాకూడదని, అలా తయారైతే అమ్మకందారులకు గట్టిగా హెచ్చరికలు జారీ చేయాలని తెలిపారు. చట్ట ప్రకారం కఠిన శిక్షలతో పాటు కేసులు, జైలు శిక్ష ఉంటుందన్నారు. నాటుసారా మానేద్దాం- ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అన్న స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని తెలిపారు. నవోదయం ద్వారా గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు సమాచారాన్ని అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాకు తరలిరండి : సీపీఐ పిలుపు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: అర్హులైన పేదల ఇళ్ల స్థలాల కోసం ఈ నెల 3న కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు కలెక్టరేట్ ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించి, జీఓ విడుదల చేశారని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఇళ్ల స్థలాలకు సంబంధించిన కార్యచరణ జరగలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించాలని డిమాండు చేశారు. ఈ నెల 3 న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటిస్థలాల కోసం వ్యక్తి గత అర్జీలు తీసుకోని కలెక్టర్ కార్యాలయానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరుకానున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో సొంత ఇళ్లు లేక, నిరుపేదలు చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారిందన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి పేదవాళ్ళకి ఇంటి స్థలంతో పాటు పక్క గృహాన్ని కేటాయించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమలో సిపిఐ మండల కార్యదర్శి చలపతి, రత్నాబాయి, రమణ, నారాయణ, గంగులమ్మ, అంజినప్ప, సురేష్ పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా 2025-26 రాష్ట్ర బడ్జెట్

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్ సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా, అభివృద్ధికి బాటలు వేసేలా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని తెలిపారు. గత ఐ దేళ్లలో రాష్ట్ర అభివృద్ధి 20ఏళ్ల వెనుకపడేలా పాలన సాగిందన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అభివృద్ధి కోసం దాదాపు 26కోట్లు మంజూరైదన్నారు. కదిరి తాలూకాను రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతానని పేర్కొన్నారు. తిరుమాడ వీధుల్లో అండర్ లైన్ విద్యుత్ పనులు చేపట్టడానికి త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు దై మండ్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలాధ్యక్షులు గొడ్డుమర్రి ఆది నారాయణ యాదవ్ అధ్యక్షతన శనివారం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధి, సమస్యలపై చర్చించి.. శాఖల వారీగా ఉన్న సమస్య లను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారు లకు ఎంపీపీ ఆదేశించారు. అలాగే రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్య శాఖ.. మంత్రి సత్యకుమార్‌యాదవ్ సహకారంతో సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. అధికారులు బాధ్యతగా పని చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని రాబోవు రోజుల్లో ఎండాకాలం కావడంతో మండలంలో ఎక్కడా నీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, కోఅప్షన్ నెంబర్ బాలముని, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా 95 శాతం పింఛన్లు పంపిణీ ..మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో వివిధ రకాలైన పింఛన్లను శనివారం 95 శాతం సిబ్బంది అధికారుల ద్వారా పంపిణీ చేశామని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పలు వార్డులలో పెన్షన్లు పంపిణీ చేసే వాటిపై ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, చేనేత, గీత, ఒంటరి మహిళలు, వితంతువులు తదితర పెన్షన్లకు సంబంధించిన 18,067 మందికి పెన్షన్లు రాగా సాయంత్రం ఐదు గంటల వరకు 7 కోట్ల 85 లక్షల 67 వేల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

మిగిలిన వాటిని (ఆదివారం సెలవు ఉన్నందున) 3వ తేదీలోప పూర్తి చేస్తామన్నారు. పెన్షన్ పంపిణీ సజావుగా జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు ఉదయ్ భాస్కర్ రాయల్, సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆరు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా కేంద్రాలలో తెలుగు/హిందీ/సంస్కృతం పరీక్షలు సజావుగా నిర్వహించామని చీఫ్ సూపర్డెంట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 1835 మంది విద్యార్థులకు గాను 1786 మంది విద్యార్థుల హాజరు హాజరయ్యారన్నారు. మొత్తం 97.32 శాతం నమోదైందని తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాలలో సిట్టింగ్ స్క్వాడ్, మరొక మూడు పరీక్షా కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేశారని, అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీస్ బందోబస్తు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మొదటిరోజు ప్రథమ సంవత్సరం, రెండవ రోజు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 15వ తేదీ వరకు నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఆర్టీసీ బస్సు ..మోటార్ సైకిల్ ఢీ ఒకరు మృతి

విశాలాంధ్ర, కదిరి టౌన్ : అడపాల వీదిలో నివాసము ఉంటూ పోస్ట్ ఆఫీస్ లో అసిస్టెంట్ బిపియమ్‌గా పని చేస్తున్న . దాదా పీర్, (24) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉదయం తన చిన్నాన్న బాబాజాన్ కొడుకు సయ్యద్ బాషా(17) ఇంటర్ పరీక్ష రాసిన అనంతరం స్థానిక బ్లూ మూన్ కాలేజీ నుండి తన బజాజ్ మోటార్ సైకిల్ లో ఎక్కించుకొని ఇంటికి వస్తూ ఉండగా, మార్గమధ్యములో కుటాగుల్ల వద్ద ఉన్న పులివెందుల వైపు వెళ్ళే మలుపు వద్దకు రాగానే, ప్రొద్దటూరు డిపోకు చెందిన ఇంద్ర ఆర్టీసి బస్సు బెంగళూరు నుండి ప్రొద్దటూరు వెళుతూ, సదరు బస్ డ్రైవర్ డి.బాషా అతివేగంగా వచ్చి వారి మోటార్ సైకిల్‌ను గుద్దాడు. దాదా పీర్ అక్కడే మృతి చెందినట్లు అర్బన్ సీఐ నారాయణ రెడ్డి తెలిపాడు. అతని తమ్ముడు సయ్యద్ బాషా రోడ్ మీద పడి తీవ్ర రక్తగాయాలు కాగా, స్థానికులు ఇద్దరినీ కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు పరీక్షించి దాదా పీర్, అప్పటికే చనిపోయినట్లు పేర్కొన్నారు.. తీవ్రంగా గాయపడిన సయ్యద్ బాషాను మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురము తరలించారు. మృతుడు దాదా పీర్‌కు ఇటీవలే నెల క్రితము వివాహం అయ్యింది.

ఘనంగా ఆంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన

విశాలాంధ్ర-గోరంట్ల: మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చౌండూరు వాండ్లపల్లిలో ఆంజనేయ స్వామి దేవస్థానానికి స్వర్గీయ చోండూరి నారాయణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు చౌండూరు బాలాజీ, డ్యాన్స్ కుటుంబ సభ్యులు 41 అడుగుల ధ్వజస్తంభం దేవస్థానానికి విరాళంగా ఇచ్చారు, శనివారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజా కార్యక్రమాలలో హిందూపురం ఎంపీ బికే పార్థసారధి హాజరయ్యారు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప,మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, గంగిరెడ్డి, నీలకంఠ రెడ్డి, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రవి మోహన్, వెంకట రంగా రెడ్డి, నరేంద్ర రాయల్, లక్ష్మీ నరసు, ఫిరోజ్ అహ్మద్, అవినాష్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ ముఖ్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ కార్యదర్శి నాగభూషణ కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. శనివారం పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం నిర్వహించనున్న ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సహకారంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 65 వేలకు పైగా కంటి ఆపరేషన్లతో పాటు, ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈనెల 9 వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట) శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీపీ, షుగర్ తగ్గించుకున్న తర్వాత రావాలని తెలిపారు. శిబిరం దాతలుగా కీర్తిశేషులు లలితమ్మ, కీర్తిశేషులు బిఎల్ వెంకటరెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు జివి రాజగోపాల్‌రెడ్డి కోడలు సుగుణమ్మలు వ్యవహరించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉచిత చికిత్సలు ఉచిత ఆపరేషన్, ఉచితంగా అద్దాలు ఇవ్వబడునని తెలిపారు. కంటి చికిత్సలకు వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ గుర్తింపు, ఓటర్ కార్డులలో ఏదేని రెండు జిరాక్స్ కాపీలు, మూడు ఫోటోలు, సెల్ నెంబర్తో చిరునామాతో రావాలని తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, అసిస్టెంట్ గవర్నర్ రత్నశేఖర్ రెడ్డి, కొండయ్య, బోనాల శివయ్య, పెరుమాల దాస్, గట్టు హరినాథ్, బండారు వెంకటాచలం పాల్గొన్నారు.

రాష్ట్ర హెూం మంత్రిని కలిసిన జడ్పిటిసి

విశాలాంధ్ర - అగళి : అనంతపురం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను మండల జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామిలు శనివారం అనంతపురం జిల్లాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా కలిసారు. అనంతపురం పట్టణంలోని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్వగృహంలో మంత్రి వంగలపూడి అనితని కలిసి వివిధ సమస్యలను విన్నవించినట్లు జెడ్పిటి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామిలు తెలిపారు, ముఖ్యంగా అగళి పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందని, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని మండలంలో ఉన్న వివిధ సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వెంటనే మీ సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని జడ్పిటిసి తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి జయన్న, కోడిపల్లి రమేష్, సర్పంచ్ నరసింహ మూర్తి,నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, తిప్పేస్వామి మాజీ ఎంపీపీ నరసింహప్ప పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ పరిశీలన

విశాలాంధ్ర-గుడిబండ : మండలంలోని జమ్మలబండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీని పెనుగొండ ఆర్‌డిఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పంపిణీ చేయాలని,పి4 సర్వే తదితర సర్వే పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తహశీల్దార్ కరుణాకర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అగ్రీ ఇన్ పుట్ డీలర్లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కదిరి: డివిజన్ పరిధిలోని అగ్రీ ఇన్ పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ఎరువుల దుకాణదారులకు ఎరువులు విత్తనాలు పురుగు మందులు అమ్మకం చట్టంపై వివరించారు. ప్రతి దుకాణదారుడు నియమ నిబంధనల అనుగుణంగా వ్యాపారం చేయాలని, ఎమ్మార్పీ ధరలకే క్రయ విక్రయాలు చేసి రైతులకు బిల్లులు ఇవ్వాలని, వ్యవసాయ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్య నారాయణ, వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త కిరణ్ కుమార్‌రెడ్డి, పాల్గొన్నారు.

రేషన్ సరఫరాలో ఫిర్యాదులు వస్తే చర్యలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు పంపిణీ చేసే నిత్యావసర సరుకుల సరఫరాలో లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ దేవేంద్ర నాయక్ ఎండియు ఆపరేటర్లకు హెచ్చరించారు. తూర్పు నడిమిపల్లి గ్రామంలో శనివారం ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. తూకాలలో అవకతవకలకు పాల్పడరాదని సూచించారు. అనంతరం అదే పంచాయతీలో సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదును పంపిణీ చేశారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు వద్ద మామిడి తోటలో వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపింది.మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకుని ఆత్మహత్య చేసుకున్నాడా హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేశారా అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. బుక్కపట్నం మండలం కొత్తకోటకు చెందిన నగేష్ గత కొంతకాలంగా వెంగళమ్మ చెరువుకు వచ్చి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వెంగళమ్మ చెరువుకు సమీపంలో నగేష్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి గొంతు కింద గాయం ఉండడంతో హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.

గౌరవ వేతనం మంజూరు చేయించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని టీడీపీ క్యాంప్ కార్యాలయం నందు శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను, కురుబ కుల గుడికట్లకు పూజారులు మంత్రికి గౌరవవేతనం మంజూరు చేయించాలని వినతి పత్రాన్ని సమర్పించారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాను మునుపు కుప్పం కురుబల సభలో కురుబల ఆరాధ్య దైవం కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటిచ్చారని కావున కురుబ కుల దైవాలు గుడికట్టిన పూజారులకు గౌరవ వేతనము మంజూరు చేయించాలని కోరారు. కురుబలు ఎక్కువగా అనంతపురం, కడప కర్నూలు చిత్తూరు జిల్లాలో మాత్రమే ఉన్నారని గౌరవ వేతనం కోసం ముఖ్యమంత్రితో మాట్లాడి దేవాలయాలకు దీప నైవేద్యాలకు నిధులు మంజూరు చేయించాలన్నారు. కార్యక్రమంలో పూజారులు, రాధాకృష్ణ, చంద్రమౌళి, నరేష్, ఆదినారాయణ, అశ్వత్ నారాయణ పాల్గొన్నారు.

వైభవంగా సిడిమాను ఉత్సవాలు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం సిడిమాను ఉత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. స్వామివారిని దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకుని వచ్చి తూగు మంచం లో ప్రతిష్టాపన చేసి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. సిడిమాను కార్యక్రమంలో ఉపవాస దీక్షలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.నాయకులు ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, కుమార్ స్వామి, జయకుమార్, రామచంద్రప్ప, శివకుమార్, ఓంకారస్వామి పాల్గొన్నారు. భక్తులకు అన్ని వసతులు కల్పించారు. మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ఇషాక్ భాషా, రాజకుల్లయప్ప, వీరేష్‌లు 100మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

విశాలాంధ్ర-అగళి: స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలను పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ ఆకస్మికంగాతనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన పరీక్ష రాస్తున్న విద్యార్థుల సౌకర్యాల పట్ల ప్రిన్సిపల్ చీఫ్ సూపరింటెండెంట్ జాఫర్ ను అడిగి తెలుసుకున్నారు, మొత్తం 206 మంది విద్యార్థుల కు గాను 196 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ జాఫర్ తెలిపారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ సుబ్బారావు ఆర్ఐ చంద్రశేఖర్ ఉన్నారు,

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డీటీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని శనివారం డిప్యూటీ తహసిల్దార్ జగన్నాథ్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రానికి విచ్చేసిన విద్యార్థిని విద్యార్థుల కు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్‌కు తెలియజేశారు.

ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సాయిబాబా గుడి దగ్గర స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఈ నెల 4వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత న్యూరాలజీ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్. బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవలే మా స్పందన ఆసుపత్రిలో నూతనంగా స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించామనిచ మొదటి ఉచిత వైద్య శిబిరముగా న్యూరాలజీ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మెదడు, వెన్నుపాము, నరముల వైద్య విభాగం, మూర్ఛ వ్యాధి, ఫిట్స్, నరముల వ్యాధి సమస్యలు కలవారు, పార్కి నసన్ వ్యాధి ,అల్జీమర్స్ వ్యాధి ,కాళ్లు చేతులు జోములు, తిమ్మర్లు కలవారు మైగ్రేన్ తలనొప్పితో బాధపడువారు ఈ శిబిరానికి వచ్చి వైద్య చికిత్సలను అందుకోవచ్చునని తెలిపారు. అంతేకాకుండా ఈ సమస్యలు ఉన్నవారికి షుగరు, బిపి, ఈసీజీ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడునని తెలిపారు. ప్రజలకు అత్యంత విశ్వసనీయమైన సేవలు అందించడం మా సంస్కృతి అని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు నేరుగా మా హాస్పిటల్లో సంప్రదించవచ్చునని తెలిపారు.

ప్రభుత్వ విద్యార్థులకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ విద్యార్థులకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యమని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప తెలిపారు. అనంతరం వారు గొట్లురు జడ్పీ హైస్కూల్లో లోని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కంటిపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామని తెలిపారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ జగన్నాథం, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు, సిహెచ్ఓ అఖిల, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 02, మార్చి 2025

జెడ్పీలో కాసుల గోల..!

- సర్పంచ్‌ని డమ్మీచేసిన అధికార పార్టీ నాయకులు
- వార్డు మెంబర్లతో తీర్మానానికి యత్నం..
- ఎమ్మెల్యే బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్తా సర్పంచ్ గంగ లక్ష్మి ఆవేదన

విశాలాంధ్ర-లేపాక్షి : ఆగిన అభివృద్ధిని ముందుకు నడపాలని ప్రత్యేక ప్రణాళికతో జడ్పీ నిధులు మంజూరు అయితే వాటిని దక్కించు కొని పనులు చేయడానికి అధికార పార్టీలోనే ఇరువర్గాలు ఎత్తుకు పైఎత్తులో వేయడంతో కంచి సముద్రం పంచాయతీ కార్యాలయంలో జడ్పీ కాసుల గోల మొదలైంది. మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు అయిన కంచి సముద్రం పంచాయతీలో మొదటి విడతలో 40 లక్షలు రెండవ విడుదల 64 లక్షలు డ్రైనేజీలు సిమెంట్ రోడ్లకు మంజూరు అయితే మొదట 40 లక్షల పనులను పురానికి చెందిన టిడిపి నాయకుడు గ్రీన్ పార్క్ నాగరాజు పనులు చేసినట్టు సర్పంచ్ పేర్కొన్నారు. అయితే రెండో విడతలో కూడా మంజూరైన 64 లక్షల పనులు ఆయనకే ఇవ్వాలని ఆ వర్గం నాయకులు సర్పంచ్ తో బెదిరించి భయపెడుతున్నట్టు సర్పంచ్ గంగా లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రమేయం లేకుండా 64 లక్షల పనులకు పంచాయతీ తీర్మానం కోసం వార్డ్ మెంబర్లతో తీర్మానం చేసే ప్రయత్నం లో విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆ సమావేశాన్ని అడ్డుకుంది. అయితే అక్కడున్న కొంతమంది పనులు ఆశావాలు మాకు సర్పంచ్ సంతకాలు అవసరం లేదని మహిళా సర్పంచ్ పై దురుసుగా ప్రవర్తించినట్టు తెలుస్తుంది. అయితే మరికొద్ది సేపటికే కొంతమంది సర్పంచి ఇంటి పైకి వెళ్లి చిందులు వేశారని మాట

వినకపోతే పార్టీ నుండి దూరం చేస్తామని బహిరంగ బెదిరింపులకు దిగినట్టు సర్పంచ్ భర్త శనివారం అప్ప ఆవేదన చెందారు. జడ్పీ నిధుల నుండి పనులు చేయాలంటే గ్రామపంచాయతీ తీర్మానం తప్పనిసరిగా చేయవలసి ఉంది. పనులు చేజిక్కించుకోవడం కోసం అడ్డదారిలో ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని అధికార పార్టీలోని మరో వర్గం బహిరంగ విమర్శలు గుప్పిస్తుంది. ఈ సంఘటనపై ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లి ఒక దళిత సర్పంచ్ గా నాకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేస్తానని గంగ లక్ష్మి తెలిపారు. అధికారమచ్చి 9 నెలలు కాకుండా తెలుగు తమ్ముళ్ల గ్రూపులుగా ఏర్పడి పనుల కోసం ఎంతకైనా తెగించింది చూసిన ప్రజలు అధికార పార్టీ నాయకుల పనితీరుపై నవ్వుకుపోయారు..

కంకర పరిచారు.. తారు రోడ్డు మరిచారు

విశాలాంధ్ర- శింగనమల : శింగనమల గ్రామపంచాయతీలోని గోవిందరాయునిపేట రోడ్డు గత వైసిపి ప్రభుత్వంలో కంకర పరిచారు, తారు రోడ్డు వేయడం మరిచారు. గ్రామంలోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సిందేనని, గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఉమ్మడి ప్రభుత్వం గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ అధ్యయమని, చెప్పుకుంటున్నా గ్రామాల అభివృద్ధి కాగితాలకే పరిమితమౌ తున్నాయని, అధ్వాన స్థితిలో గ్రామీణ ప్రాంత రహదారులు ఉన్నాయని,గోవిందరాయుని పేట గ్రామరహదారి వైపు ఓసారీ చూడాలని, కంకర వేశారు. తార వేయడం మరిచారు. రాష్ట్రం లో ఏప్రభుత్వం అధికారంలో వున్న గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధినే తమ ధ్యేయమనీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. అయితే అవన్ని కాగితాలకే పరిమిత మవుతున్నా యని, గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలోకి వెళితే శింగనమల మండలంలోని

గోవిందరాయునిపేట గ్రామ రహదారి చాలా అధ్వాన్న స్థితిలో వుందని,రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేశారని, దీంతో ఈ రహదారిలో నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఎర్పడుతుందని గ్రామస్థులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తారు రోడ్డు నిర్మించాలని గోవిందరాయుని పేట గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అర్ధాంతరంగా ఆగిపోయిన అంగన్వాడి కేంద్రం

విశాలాంధ్ర - శింగనమల :మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి 2023లో అంగన్వాడి భవనం మంజూరయ్యింది. ఈ భవనాన్ని ఒక కాంట్రాక్టర్ ఏడు లక్షల రూపాయలకు దక్కించుకున్నాడు, భవన నిర్మాణం పనులు చేపట్టారు. రూ.5 లక్షల వరకు బిల్లులు చేసుకొని భవనం పూర్తిగా కాకుండానే వదిలేసిన దుస్థితి తయారైంది, ఈ నిర్మాణానికి ఇంకా ఎక్కువ మొత్తం ఖర్చవుతుందని, రూ.5లక్షల బిల్లులు చేసుకుని తిని కాంట్రాక్టర్ చేతులెత్తేసిన వైనం, అంగన్వాడి భవనం చుట్టూ ముళ్ల గంపలతో పేరుకుపోయి బిల్డింగ్ కనిపించకుండా పోతోందని, ఇదే విధంగానే కొనసాగితే శిథిలావస్థకు చేరే అవకాశాలున్నాయని,ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలోని అంగన్వాడి కేంద్రం నిర్మాణంను పూర్తి చేయాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

విష జ్వరాలతో ప్రజలు..

విశాలాంధ్ర - కనేకల్ : గ్రామంలో ఇటీవల కాలంలో దోమల బారిన పడి విష జ్వరాల తో తల్లడిల్లి పోతున్న ప్రజలు. గ్రామంలోను మరియు పరిధిలోను అనేక పల్లెలో కూడా అనేక చోట్ల దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి, ఇకనైనా ఈ దోమలను నివారించే విధంగా పోగ పాంగింగులను ఏర్పాటు చర్యలను చేపట్టాలని పంచాయతీ సెక్రటరీకి సిపిఐ పార్టీ కనేకల్ మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి తెలియజేయడం జరిగినది. కొన్ని చోట్ల కనేకల్ మండలం పరిధిలో ఉన్న వంటి కొన్ని పల్లెల్లో కూడా దోమలు నివారించడం జరిగినది అని,అదే విధంగా కూడా ఇలాగే కొన్ని పల్లేలో కూడా ఇంకా ఈ దోమలు నివారించే విధంగా పోగ పాంగింగులను చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ కనేకల్ మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మాస్ వలి కోరుతున్నారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలం దేవగిరి క్రాస్ గ్రామానికి చెందిన చిన్నసుంకన్న అనే రైతు ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న వెలుగు సీసీ ఖాజన్న 20 కి.మీ. దూరంలో బళ్లారి విమ్సు వెళ్లి ఫింఛన్ రూ. నాలుగు వేలు అందించాడు. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లబ్ధిదారునికి ఫింఛన్ అందించడంతో ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న లబ్ధిదారుడు, కుటుంబసభ్యులు సీసీ ఖాజన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

సాంకేతికతలో నిరంతరం అన్వేషణ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: సాంకేతికతలో నిరంతరం అన్వేషణ చేపట్టాలని సీనియర్ దేవోప్స్ ఇంజనీర్, కేఎల్ఏ-టెంకార్ సాఫ్టేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏ.ప్రకాష్ పేర్కొన్నారు.మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగములో స్టూడెంట్స్ చాప్టర్ వారి సహకారంతో మాస్టరింగ్ క్లౌడ్ అండ్ దేవోప్స్ టూల్స్ అనే అంశం పై రెండు రోజుల హాండ్స్ ఆన్ వర్కుషాప్ ను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంపెనీలు సాఫ్ట్‌వేర్, సేవలను వేగంగా,సమర్థవంతంగా, తక్కువలో పాలతో అందించడానికి నిరంతరం ఒత్తిడికి గురవుతున్నాయి. డెవలప్‌మెంట్, ఆపరేషన్స్‌కు ఉద్దేశించిన దేవ్ ఆప్స్ విధానం, ఈ డిమాండ్‌లను తీర్చడానికి ఒక క్లిష్టమైన పరిష్కారంగా ఉద్భవించింది అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథమ్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథన్, మిట్స్ ఐ.ఎస్.టి.ఈ కోఆర్డినేటర్ కె. మహమ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం వాయిదా

విశాలాంధ్ర-కదిరి: కదిరి పురపాలక సంఘములో ఈ నెల 9నుండి 23వరకు జరిగే శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు సంభందించిన బహిరంగ వేలాన్ని మార్చి 6కువాయిదా వేసినట్టు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ తెలిపా రు.6న మున్సిపల్ కార్యాలయంలో సాయంత్రం 4గంటలకు జరిగే ఈ బహిరంగ వేలం లో పాల్గొనే వారు రూ.3,50,000 చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో తరగతులు పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రాథమిక పాఠశాలలోనే 3,4,5, తరగతులను పునః ప్రారంభించాలని వజ్రకరూరు మండలం చాబాల గ్రామ సర్పంచ్ మల్లెల జగదీష్, విద్యార్థుల తల్లిదం డ్రులు పేర్కొన్నారు.శనివారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అదిరాజేష్ అధ్యక్షత నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ ప్రాథ మిక పాఠశాలలోనే మూడు, నాలుగు , ఐదుతరగతులు ఉండాలని ఆదర్శ పాఠశాలగా కూడా ఎంపిక చేసుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామ పంచాయతీ వారు కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు గ్రామపంచాయతీ యొక్క తీర్మానాలను విద్యాశాఖ అధికారులు పరిగణలోకి తీసుకొని తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే యధావిధిగా ప్రారంభించారని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పూసల నరేష్, ఉపాధ్యాయులు శ్రీధర్, ఎస్ఎంసి కమిటీ సభ్యులు నక్కల కేశన్న, నిమ్మగంటి వన్నూరు స్వామి, రామ తులసి, శ్రీనివాసుల కృష్ణ, బైనేఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీలో పాల్గొన్న ఎంపీ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం లోని చౌండూరి వాండ్ల పల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారధి పాల్గొన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ల అందజేయడం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సాధారణ పెన్షన్లను రూ.3 వేల నుంచి 4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి 6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15 వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయమే లబ్ధిదా రుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లుఅందజేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో కమ్మవారి పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహాప్ప,మండల ప్రధాన కార్యదర్శి ఆశ్వర్థ రెడ్డి,గంగి రెడ్డి ,నీలకంఠ రెడ్డి,ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,రవి, వెంకట రంగా రెడ్డి, సరేంద్ర రాయల్,లక్ష్మీ నరసు, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై హర్షం వ్యక్తం : జనసేన నాయకులు

విశాలాంధ్ర - శింగనమల : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు యువ నాయ కులు తోట రామ్మోహన్‌లు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖ కు అన్నదాత సుఖీభవ,పేదలకు ఆరోగ్య భీమా, తల్లికి వందనం, దీపం పథకం ఇతర పథకాలకు నిధులు కేటాయిం చడం అదే విధంగా రైతాంగానికి ఉపయోగపడేలా వ్యవసాయ రంగానికి నిధులను కేటాయించడం పట్ల ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు.

హాస్టల్ తనిఖీ

విశాలాంధ్ర - డీ.హిరేహాళ్ : మండలంలోని జిల్లా కలెక్టర్ అనంతపురం వారి ఆదేశాల మేరకు అస్లాం భాష ,సుధాకర్ నాయక్ వారు సోషల్ వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ చేశారు హాస్టల్ గల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ సమావేశంలో పరిపాలనా అధికారి బలరాం రావు మల్లేష్ పాల్గొన్నారు సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్ అనంతపురం వారికి నివేదిక అందజేస్తాం అని అస్లాం భాష తెలిపారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పీఠాధిపతి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కైలాస క్షేత్రానికి అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రముఖ ఆయుర్వేదిక వైద్యులు శ్రీ కైలాస క్షేత్ర పీఠాధిపతి తిరుపతి స్వామి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్వరమే ఆర్టీసీ ఎండికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రతిరోజు పెనుకొండనుండి కియా పరిశ్రమ. గొందిపల్లి, శ్రీ కైలాసము మీదుగా ధర్మవరం ప్రత్యేక ఆర్టిసి బస్సు వేసి ఆర్టీసీ సేవలో ప్రారంభించారు. నూతన బస్సును జెండా ఊపి పీఠాధిపతి శనివారం బస్సును ప్రారంభించారు. దీంతో చుట్టుపక్కల గ్రామ స్తులుతో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఆర్టీసీ బస్సు రావడం వారు ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పీఠాధిపతి తిరుపతి స్వామి తోపాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగన్న అంజన్ రెడ్డి లక్ష్మి రెడ్డి గొందిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బంజారాల భాష గోర్బోలిని

రాజ్యాంగంలోని షెడ్యూల్ 8లో చేర్చాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : దేశవ్యాప్తంగా 15కోట్లు భారత బంజారా లు మాట్లాడే గోర్బోలి భాషను రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ 8లో చేర్చాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని లోకసభ స్పీకర్ ఓం బిర్లాని బంజారా గిరిజన సమైక్య వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ కె మహేష్ బంజారా విజ్ఞప్తి చేశారు. దేశ రాజధాని ఢిల్లీ నందు బంజారాలు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన లోక్సభ స్పీకర్‌ను మహేష్ బంజారా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ గోర్ బోలిని షెడ్యూల్ 8లో చేర్చాలని అలాగే క్రాంతికారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినముగా ప్రకటించాలని సేవాలాల్ జయంతి ఉత్సవాలకు 100 కోట్లు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక తరహాలో ఆంధ్రప్రదేశ్లో కూడా తాండా డెవలప్మెంట్ సొసైటీని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు విరివిగా కల్పించా లని కోరారు. బంజారాలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే హర్యాలీ తీజ్ పండుగ హెూలీ పండుగలను పాఠ్యపుస్తకాల్లో ముద్రించి బంజారా సంస్కృతిని దేశవ్యాప్తంగా తెలియజేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

వైసీపీ నాయకుల పరిస్థితి దయనీయం

విశాలాంధ్ర - శింగనమల : మాజీ మంత్రి వైసీపీ నాయకులు సాకే శైలజానాథ్ నివాసంలో వైసిపి నాయకుడు దాసరి వెంకటరమణ శనివారం కలిశారు. అనంతరం దాసరి వెంకటరమణ మాట్లాడుతూ శింగనమల మండలంలో వైసీపీ నాయకుల పరిస్థితి దయనీయ స్థితిలో దారుణంగా ఉందని కనీసం మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ల ఫ్లెక్సీలు కూడా కట్టుకో లేనిపరిస్థితుల్లో ఉన్నామని, వివరించారు,మండలంలో రాజకీయాలు అనేక కోణాలలో ఉన్నాయని సాకే శైలజానాథ్ తో సంభాషించారు. ఇలాగైతే వైసీపీ నాయకులు కార్యకర్తల మనుగడ సాధ్యం కదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకోవడానికి కూడా మండలంలో భయపడే పరిస్థితులున్నాయని, మాజీమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సాకే శైలజనాథ్ శింగనమలలో పర్యటించి, కార్యకర్తల్లో నాయకుల్లో మనో ధైర్యాన్ని నింపాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సీడీపీఓ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినో త్సవ వారోత్సవాల సందర్భ ంగా పట్టణంలో ఎన్టీఆర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా అర్బన్ కాలనీ ఐసిడిఎస్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ ,అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ డా జి. శాంతలక్ష్మి మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో నినాదానికి కార్యక్రమమునకు 10 సంవత్సరములు అయిన సందర్భంగా 2025 మార్చి 1 నుండి 8 తేది వరకూ మహిళా దినోత్సవ వారోత్సవాలు జరుపుకుంటున్నాము అని, ఈ సంవత్సరం ముఖ్యంగా మహిళలు మరియు బాలికల హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశాలపైన కార్యక్రమాలు జరుపుకుంటు న్నాము. ఈ కార్యక్రమం లో పెనుకొండ, రొద్దం మండలాల సూపర్వైజర్లు లు సుజాతమ్మ, అనురాధ, పుష్ప,ఎర్రమ్మ అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

మహిళ సాధికారతతోనే స్వాలంబన

విశాలాంధ్ర-పుట్టపర్తి: మహిళ సాధికారత తోనే స్వాలంబన అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానికకలెక్టరేట్లోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గుర్తించి వాటిని గౌరవించాలని, అలాగే మహిళలకు సమానంగా వనరులు నాయకత్వ అవకాశాలను కల్పించి, లింగ సమానత్వాన్ని సాధించడం మహిళలపై హింసను నిరోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ శ్రీమతి ఫిరోజా బేగం డి ఎం అండ్ హెచ్ ఓ, శ్రీమతి గాయత్రి సిడిపిఓ, సురేష్ కుమార్ డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీమతి నాగలక్ష్మి పిఓ, శ్రీ మురళీధర్ పిఓ, శ్రీమతి ఉమాదేవి మరియు బిందు ఓ ఎస్ సి, శ్రీమతి సునీత శిశు గృహ మేనేజర్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ డిసిపియు, ఓఎస్సీ సిబ్బంది, శిశు గృహ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు మెప్మా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర హెూం మంత్రిని కలిసిన జెడ్పీటీసీ

విశాలాంధ్ర - అగళి : అనంతపురం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితను మండల జడ్పీటిసి ఉమేష్, కన్వీనర్ కుమార స్వామిలు శనివారం జిల్లాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా కలిసారు. అనంతపురం పట్టణంలోని మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు స్వగృహంలో మంత్రి వంగలపూడి అనితని కలిసి వివిధ సమస్యలను మంత్రికి విన్నవించినట్లు జెడ్పిటి ఉమేష్ కన్వీనర్ కుమార్ స్వామిలు తెలిపారు. ముఖ్యంగా అగళి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది కొరత ఉందని వెంటనే ఖాళీగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయాలని అలాగే మండలంలో ఉన్న వివిధ సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. దీంతో స్పందించిన మంత్రి వెంటనే మీ సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని జడ్పిటిసి ఉమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి మండల ప్రధాన కార్యదర్శి జయన్న, కోడిపల్లి రమేష్, సర్పంచ్ నరసింహమూర్తి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, తిప్పేస్వామి మాజీ ఎంపీపీ నరసింహప్ప, ఫైనాన్స్ నారాయణప్ప, టీ పుడి రాజన్న, కృష్ణారెడ్డి పి. బ్యాడిగెరా సురేష్, బసవరాజు,శివప్ప రాజగోపాల్,మంజుచరణ్, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హంపి ఉత్సవం

విశాలాంధ్ర - డీ హిరేహాల్ : మండలం విజయనగర జిల్లా కొత్తపేటలో విశ్వవిఖ్యాత హంపి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకప్ప, జట్టు యరిగుడి గ్రామం, కొత్త తాలూకా, బల్లా జిల్లా ఆద్య నేను ఈ ద్వారా తెలియజేసేందుకు మొట్ట మొదటి సార్లు 2025 కొత్త లైన్ హంపి ఉత్సవ కార్యక్రమంలో నాకు జానపద సంగీత కార్యక్రమం చేయడానికి అవకాశం చేసికొట్టిరతకంత కన్నడ సంస్కృతి శాఖ సహాయకుడు దర్శకులకు అభినందిస్తాను, నేను జానపద సంగీత కార్యక్రమం చేసే వేదిక సాస్వేకాళు గణప వేదికలో జానపద సంగీతం కార్యక్రమాన్ని అత్యంత మనస్పూర్తిగా నిర్వహించి కొడతాను. మన కార్యక్రమంలో పాల్గొన్న కళాకా రులు. హులుగప్ప ఎస్ ఎం, జానపద కళాకారులు, బి ఆనంద కళాకారులు, డి హేమంత్ వాద్య కళాకారులు, ముద్దటనూరు తిప్పేస్వామి క్యాష్యూ మరియు రంగభూమి కళాకారులు, హనుమయ్య జానపద కళాకారులు, తిరుమలేశ జానపద కళాకారులు, సంతోష్ కళాకారులు, అనిలు కళాకారులు, రాఘవేంద్ర కళాకారులు, హెచ్.గంగమ్మ కళాకారులు, సంగీత మరియమ్మనళ్ కళాకారులు, హంపి అబ్బాయి యూట్యూబ్ ఛానల్ వారు పాల్గొన్నారు.

భూ సమస్యలపై ఆర్‌డీవో సువర్ణ విచారణ

విశాలాంధ్ర-గోరంట్ల: రైతులకు సంభందించిన భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆర్డీవో కోర్టుకు వెళ్లారు. దీంతో 16 కేసులు వుండటంతో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ గోరంట్ల పట్టణం లోని తహసిల్దార్ కార్యాలయంలో రైతులను పిలిపించి భూ రికార్డులనుపరిశీలించి,విచారణ చేపట్టారు,రైతులు భూములకు సంబంధించిన రికార్డులు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు తనిఖీ చేశారు.

భర్త మృతి చెందిన తక్షణం భార్యకు పింఛన్

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నూతనం గా ప్రవేశపెట్టిన పెన్షన్ల పంపిణీ నూతన జీవోలో భాగంగా భర్త మృతి చెందిన నెలకే భార్యకు పెన్షన్ ను యధావిధిగా అందించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ ,చేనేత జౌళి శాఖా మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల పట్టణంలోని 4 వ సచివాలయం వద్ద గల పి.రంగనాథం మృతి చెందడంతో వెంటనే అతని భార్య పి.సరోజమ్మకు శనివారం పింఛన్‌ను అందజేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి షేక్ అజ్మతుల్లా, మాజీ వార్డు మెంబర్ ఉస్మాన్ ఖాన్, అమానుల్లా, ఫయాజ్ తదితర నాయకులు కార్యదర్శి సౌమ్య,వెల్ఫేర్ అసిస్టెంట్ శిల్పా,అగ్రికల్చర్ గౌతమ్, పాల్గొన్నారు, అదేవిధంగా నూతన జీవో 01-11-2024 న వచ్చినప్పటి నుండి గోరంట్ల మండలంలోని 20 సచివాలయాల పరిధిలో 36 పెంక్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

జిల్లా ఉప విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-పెనుకొండ : జిల్లా ఉప విద్యాశాఖ అధికారిగా బాధ్య తలు చేపట్టిన పద్మప్రియ శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రిని సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అన్ని పాఠశాలల్లో పర్యవేక్షణ పెరగాలని 10వ తరగతి పరీక్ష ఫలితాలలో పెనుకొండ నియోజకవర్గం మంచి ఫలితాలు వచ్చేటట్టు చూడాలని కోరారు. పదవ తరగతి విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికను అమలు చేయాలని పరీక్షలకు 15 రోజులు గడువు మాత్రమే ఉందని పిల్లల మీద శ్రద్ధ ఉంచి మంచి ఫలితాల వచ్చే విధంగా శ్రద్ధ కనపరచాలని సూచించారు. ఆమెతో పాటు ఎంఈఓ సుధాకర్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్ర భారతి పాఠశాల 15వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - గుడిబండ : మండల కేంద్రంలోని రవీంద్ర భారతి విద్యానికేతన్ పాఠశాల 15వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీవీరభద్ర శివాచార్య మహాస్వామి,చిదానంద భారతి స్వామి, సువర్ణ భారతిఇనిస్టిట్యూట్ చైర్మన్ నీలకంఠారెడ్డి, పివిఆర్ పాఠశాల కరస్పాండెంట్ వెంగమనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర భారతి కరస్పాండెంట్లు రవీంద్ర,చిత్తయ్య, రాజు మాట్లాడుతూ 15సంవత్సరాలుగా మండలంలోని విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే తమకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు ఈ క్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మందలపల్లి శ్రీరంగ పాఠశాల కరస్పాండెంట్ నాగరాజు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బడ్జెట్‌పై హర్షం

విశాలాంధ్ర - ఉరవకొండ : కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులు, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య భీమా, తల్లికి వందనం, దీపం పథకం ఇతర పథకాలు నిధులు కేటాయించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి చెందేలా బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

పూర్వ విద్యార్థులతో సంబంధాలు అవసరం

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూర్వ విద్యార్థులతో సంబంధాలను కొనసాగించడం వల్ల కళాశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అష్రాఫ్ ఆలీ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పూర్వ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తరచు కళాశాలకు వచ్చి ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు విలువైన సలహాలు సూచనలను అందించాలన్నారు. పూర్వపు విద్యార్థుల అసోసియే షన్ ప్రెసిడెంట్ సెజల సురేశ్ మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ఉన్న ప్రతి సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు కళాశాల అనేక విధాలుగా అభివృద్ధి చెందడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కళాశాలకు రోడ్డు సదుపాయం కోసం ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్ ని కలిసి సమస్యను వివరించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హిందాయి స్టీల్, సుజలాన్, కియా మోటార్స్ ఇలాంటి సంస్థల ద్వారా ఎంతో ప్రగతి సాధించింది అన్నారు.ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు మహేష్, రహముద్దీన్, రామ్ కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్, మరియు అధ్యాపకులు డాక్టర్ వి నరసింహారెడ్డి, సురేష్ బాబు , మోసెస్ రవీంద్రనాథ్, చంద్రం బాబుతో పాటు ఈ పూర్వ విద్యార్థుల పాల్గొన్నారు.